# ఐదవ సార్వత్రిక సామ్రాజ్యము (దేవుని రాజ్యము)

## పాఠము-8



బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

### పాఠము – 8

# ఐదవ సార్వత్రిక సామ్రాజ్యము

## (దేవుని రాజ్యం)

**ముఖ్య గమనిక:** ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జేమ్స్ వెర్షన్" (Authorized KJV) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(BSI Telugu Version) బైబిలు గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

నేడు మనము **దేవుని రాజ్యమును** గూర్చి ధ్యానించెదము.

**ఇది ఎలాంటి రాజ్యము ?**

**ఈ రాజ్యము ఎప్పుడు వస్తుంది ?**

**మరియు, ఈ రాజ్యము ఎలా స్థాపించబడును ?**



ఈ ప్రశ్నలంటికి జవాబును తెలుసుకుందాం, బహుశా ఇది **బైబిలు నందు చాలా ముఖ్యమైన పాఠము** కావచ్చు,

అందులోను క్రొత్తనింధనలోని ముఖ్యమైన ఉపదేశము.

బాప్తిస్మమిచ్చు యోహాను తన **మొదటి** ప్రసంగములోనే ఈ రాజ్యమును గూర్చి ప్రస్తావించుట మనము చూడగలము.

**మత్తయి 3:1,2**

"ఆ దినములయందు బాప్తిస్మమిచ్చు యోహాను... పరలోకరాజ్యము సమీపించియున్నది, మారుమనస్సు పొందుడని... ప్రకటించుచుండెను."



అలాగే యేసుప్రభువు యొక్క **మొదటి** ప్రసంగము కూడా ఈ రాజ్యమును గూర్చినదిగా వుండెను-

### మత్తయి 4:17

**"పరలోకరాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను"**

అంతేకాక, యేసుప్రభువు చెప్పిన **39 ఉపమానములలో** అధిక శాతం ఈ రాజ్యమును గూర్చినదిగా ఉండెను.

వాస్తవానికి మత్తయి సువార్త **13వ అధ్యాయములోని 7** ఉపమానములు **"దేవుని రాజ్యమును గూర్చిన ఉపమానములు"** అని చెప్పుదుము.

యేసు తన శిష్యులకు నేర్పిన ప్రార్థనలో కూడా ఈ రాజ్యమును గూర్చియు, దానికోసం ప్రార్థన చేసెను ఈ విషయాన్ని క్రింది వాక్యములో చదువగలము-

### మత్తయి 6:10

**"నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక."**

యేసుప్రభువు ప్రకటించిన సువార్త కూడా **"దేవుని రాజ్యపు సువార్త"** గానే పిలువబడెను.

### మత్తయి 9:35

**"యేసు వారి సమాజమందిరములలో బోధించుచు, రాజ్య సువార్త ప్రకటించుచు,..."**

శిష్యులు మొదటిసారి ప్రకటించుటకు పంపబడినప్పుడు వారు కూడా రాజ్యపు సువార్తను బోధించవలెనని కోరబడిరి-

### మత్తయి 10:7

"పరలోక రాజ్యము సమీపించియున్నదని ప్రకటించుడి."

కాబట్టి బైబిలు నందున్న "దేవుని రాజుమును" గూర్చిన పాఠము...యేసుప్రభువుకు, ఆయన శిష్యులకు ఎంతా **ముఖ్యమైనదిగా** ఉండెనో చూశాము.

**అయితే నేటి క్రైస్తవుల నడుమా...మరియు క్రైస్తవ సంఘములలో ఈ దేవుని రాజ్య సువార్త ఎందుకు అధికముగా మాటలాడబడుట లేదు?**



దీనిగూర్చిన కారణములను క్రింది వాక్యములో కనుకొనగలము, చదువుదాం–

**లూకా 17:20,21**


**"దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినపుడు – ఆయన దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను."**



**ఔను, ఇదే కారణమగును !!**

అది ఏమిటంటే, ఈ వాక్య ప్రకారము "దేవుని రాజ్యము" **ప్రజల హృదయములోనే** ఉన్నదని...భూమిపై దేవుని రాజ్యము **ప్రత్యక్షముగా స్థాపించబడదనే** సామాన్యమైన అభిప్రాయమును జనులు కలిగియున్నారు.

కాబట్టి, గొప్ప క్రైస్తవ మతప్రచార పనిలో(**Missionary work**) ఎల్లప్పుడూ లోకమును **మార్చుటకు** ప్రయత్నములు చేయబడుచున్నది. అలాగే జనులను క్రైస్తవులుగా మార్చుట ద్వారా భూమిపై **"మనుష్యుల హృదయములో"** దేవుని రాజ్యము స్థాపించబడునని నమ్ముచున్నారు.



**బైబిలు ప్రకారము ఇది సరియా?**

లూకా **17:20ను** జాగ్రత్తగా చదివినపుడు, యేసు పరిసయ్యులతో మాటలాడుతు, జవాబిచ్చుచు వుండెనని తెలుస్తుంది–

వారిని ఆయన బాహాటముగా–

## "వేషధారులారా" అనియు, "సున్నము కొట్టిన సమాధులారా" అనియు చెప్పుచున్నాడు (మత్తయి 23:27)



అలాగైతే యేసు దేవుని రాజ్యము ఆ పరిసయ్యుల హృదయములలో...**వుండాలని చెప్పుచున్నాడా** ?

**ఖచ్చితముగా లేదు !**

**మరి యేసుప్రభువు మాటలకు అర్ధమేమి?**

దీనికి గల జవాబును మనము ఎన్ఐవి బైబిలు అనువాదములో కనుకొనగలము– ఈ వాక్యమునకు **క్రింద ఇవ్వబడిన** సూచనలో **"మీ మధ్యలో"** అని ఇవ్వబడియుండుట చూడగలము.

వాస్తవనికి యేసుప్రభువు చెప్పదలుచుకున్నది ఏమిటంటే, దేవుని రాజ్యము ఒక గొప్ప ప్రదర్శనవలె బహిరంగముగా రాదు కాని,

**రహస్యముగా** లేదా **అందరు ఎరుగని రీతిలో** స్థాపించబడుననియు, అంతేకాక, కొంత కాలము జరిగిన పిమ్మట అందరూ వాటిని గ్రహించి దేవుని రాజ్యము

**ఇదివరకే** స్థాపించబడెననియు, అది వారి **మధ్య ఉండుటయు** గ్రహించెదరని యేసుప్రభువు చెప్పుచున్నాడు.

**"...ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది.."**

**కాబట్టి దేవుని రాజ్యము నిజముగా ఉన్నదనియు, ఈ రాజ్యము భూమియంతయు వ్యాపించి ఏలుననియు చూస్తున్నాము.**

వాస్తవానికి, ఈ భూమిపై దేవుని రాజ్యము **చాలా కాలమునకు క్రితమే** స్థాపించబడియుండెను.

**ఎప్పుడు అని మీరు చెప్పగలరా ?**

**ఔను, ఈ రాజ్యము ఏదేను తోటలో ఉండెను.**



దేవుడు ఆదామును **రాజుగా** నియమించి, ఈ భూమిని అతని అధికారమునకు లోపరచెను.

దీనిని గూర్చి బైబిలులో స్పష్టముగా వ్రాయబడియున్నది –

**ఆదికాండము 1:26**

"...ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను."

ఔను, ఆదాము యొక్క **అధికారమును, రాజరికం** లేదా ఏలుబడిని గూర్చియే క్రింది వాక్యములో వ్రాయబడియున్నది–

**కీర్తన. 8:5**

"....మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నాడు."



అయితే, మనము చూశామంటే
ఆదాము **అతి తక్కువ కాలములోనే**
తన కిరీటమును
**రాజ్యమును**
పోగొట్టుకొనెను.

ఔను, హవ్వ
మోసపోయెను...
ఆదాము కూడా ఆమెను
**వెంబడించుటకు**
తీర్మానించెను.

అది మొదలుకొని ఆదాము అతని సంతతి యావత్తు **దాసులైరి**, సాతాను వాని దూతలు ఆదాము సంతతిని ఏలుబడి చేసిరి.

ఔను, సాతాను **అపహరించుకొన్న అధికారమును** ఉపయోగించి ఏలుటకు మొదలుపెట్టెను, మనుష్యుల మధ్య తన రాజ్యమును స్థాపించసాగెను.

అటుపిమ్మట **మనుష్యులు సాటి మనుష్యులను ఏలుటకు ఆరంభించెను**, వారు తమవంటి మనుష్యులను బానిసలుగా చేసుకొని రాజ్యమును స్థాపించిరి.





ఇది **ఎన్నటికిని** దేవుని చిత్తము కాదు, అయినను మనుష్యులకు కొన్ని పాఠములను నేర్పించు నిమిత్తము, దేవుడు కొంత కాలమునకు వీటిని **అనుమతించెను.**

ఇలా జరుగుచుండగా కొంత కాలమైన తరువాత, దేవుడు తన రాజ్యమునకు... **ఛాయ (నీడ) లాంటి** రాజ్యమును తన ప్రజలైన ఇశ్రాయేలీయుల మధ్య స్థాపించెను. ఇశ్రాయేలు రాజులు **"దేవుని సింహాసనమందు"** ఆసీనులైరి అని

క్రింది వాక్యము ద్వారా  చదివి తెలుసుకొనగలము.

**1 దినవృత్తాంతము   29:23**

**"అప్పుడు సొలొమోను తన తండ్రియైన దావీదునకు మారుగా <u>యెహోవా సింహాసనమందు</u> రాజుగా కూర్చుండి వర్ధిల్లుచుండెను."**

ఈ రాజ్యము ఇశ్రాయేల్ను యొక్క ఆఖరి దుష్ట సిద్కియా వరకు కొనసాగెను. ఈ దుష్టుడైన రాజును గూర్చి దేవుడు ప్రవక్తయైన యెహెజ్కేలు ద్వారా చెప్పిన మాటలు చూద్దాం

**యెహెజ్కేలు  21:25,26,27**

**"... దుష్టుడా, ఇశ్రాయేలీయులకు అధిపతీ, దోషసమాప్తికాలమున నీకు తీర్పు వచ్చియున్నది. ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - తలాటమును తీసివేయుము, కిరీటమును ఎత్తుము, ఇది యికను ఇట్లుండదు ఇకమీదట నీచుని ఘనునిగాను ఘనుని నీచునిగాను చేయుము. నేను దానిని పడద్రోయుదును, పడద్రోయుదును, <u>దాని స్వాస్థ్యకర్త వచ్చువరకు అదియు నిలువదు, అప్పుడు నేను దానిని అతనికిచ్చెదను."</u>**

ఇలాగున, దేవుని రాజ్యమునకు ఛాయ యగు ఇశ్రాయేలీయుల రాజ్యము అంతమునకు వచ్చినది.

అటుతర్వాత దేవుడు **<u>అన్యజనులను ఏలుటకు అధికారమునిచ్చెను.</u>** ఇది బైబిలు గ్రంథము నందు -

**"అన్యజనుల కాలము"** అని **లూకా 21:24**వ వాక్యములో సూచింపబడుచున్నది.

ఈ **అన్యజనుల కాలమును** గూర్చి మనము రాబోయే పాఠ్యాంశములో వివరముగా చూద్దాం.

కాని **యెహెజ్కేలు 21:27వ** వాక్యము నందు చెప్పబడిన మాటను మరల చూచినపుడు–

**"దాని స్వాస్థ్యకర్త వచ్చువరకు అదియు నిలువదు,అప్పుడు నేను దానిని అతనికిచ్చెదను."**

ఇక్కడ **"స్వాస్థ్యకర్త"** అని మన యేసుప్రభువును గూర్చి ప్రస్తావించబడుచున్నది, వచ్చే దేవుని రాజ్యమున యేసే రాజుగా వుండి పరిపాలించును. మరియు ఆయన రాజుగా **ఎప్పుడు వచ్చునంటే–**

యేసుక్రీస్తు మొదటి రాకడలో **సంభవింపక** ఆయన **రెండవ రాకడలో** నెరవేరునదిగా ఉన్నది.

దీనిని యూదులు **అర్థము చేసుకోలేదు.** వారు **యెషయా 9:6వ** వాక్యభావమును తప్పిదముగా అర్థము చేసుకొనిరి. చదువుదాం–


**"...ఆయన భుజము మీద రాజ్యభారముండును..."**

కాబట్టి యూదులు దేవుని రాజ్యము మరియు దాని మహిమ కొరకు ఎదురుచూచిరి, ఇది మెస్సీయా రెండవ రాకడలో **మాత్రమే** సంభవించవలసినదని ఎరుగకుండిరి.

అప్పటి నుండి యేసుప్రభువు నేర్పిన ప్రార్థనను క్రైస్తవులు చెప్పుచున్నను, వీరు కూడా దేవుని రాజ్యమును గూర్చియు,

ఆ ప్రార్థన యొక్క **భావాన్ని అర్థముచేసుకోలేదు.**

**"...నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక,..."**



ఔను, యూదులైతే **భూసంబంధమైన రాజ్యమును** ఎదురుచూస్తున్నారు.
క్రైస్తవులైతే **పరలోక సంబంధమైన రాజ్యమును** ఎదురుచూస్తున్నారు.

కాని, ఆయన రాజ్యము భూసంబంధమైనదియు, పరలోక సంబంధమైనదియుగాను స్థాపించబడుననుటయే సత్యమగును.

**పైన చెప్పిన రెండింటి యొక్క కలయికయే...దేవుని రాజ్యమగును**

దేవుని పరిశుద్ధ చిత్తము పాపమందును, మరణముతోను వున్న ఈ భూమిపై **నెరవేరునని** నమ్ముచున్నారా ?

**అందుకు జవాబు...అవును !**

భూమిపై దేవుని రాజ్యము **స్థాపించబడునప్పుడు** ఆయన చిత్తము నేరవేరునని...మనము చదివాము !

**ఎలా తన రాజ్యము వచ్చుననే విషయాన్ని** కూడా...మనకు దేవుడు వెల్లడించి యున్నాడు !

ఇదొక **ప్రవచనముగా** మనము చూడగలము ! !

దీనిని దానియేలు గ్రంథములో – **2వ, 7వ అధ్యాయములో** చూడగలము.

**రెండు కలల ద్వారా దేవుడు ఈ విషయాన్ని బయలుపరచియున్నాడు –**

**మొదటిది ఒక రాజు ద్వారా – బబులోను రాజైన నెబుకద్నెజరు**
**రెండవది దేవుని ప్రవక్త ద్వారా – ప్రవక్తయైన దానియేలు**

మనమిప్పుడు **2600** సం// క్రితము చూపబడిన ఈ **రెండు** కలల వివరణను, అందులో అప్పటి నుండి మనము జీవించుచున్న **ప్రస్తుత కాలము** వరకు ఉన్న రాజ్యపరిపాలన కాలమును గూర్చియు మనము తెలుసుకొనగలము.

మనము దానియేలు **2వ అధ్యాయమును** చదివి ఆరంభిస్తాం.

**దానియేలు 2:1-11**

**"నెబుకద్నెజరు తన యేలుబడి యందు రెండవ సంవత్సరమున కలలు కనెను.**

అందును గురించి ఆయన మనస్సు కలతపడగా ఆయనకు నిద్రపట్టకుండెను. కాగా రాజు తాను కనిన కలలను తనకు తెలియజెప్పుటకై శకునగాండ్రను గారడీ విద్య గలవారిని మాంత్రికులను కల్దీయులను పిలువనంపుడని యాజ్ఞ ఇయ్యగా వారు వచ్చి రాజు సముఖమున నిలిచిరి. రాజు వారితో – నేనొక కల కంటిని, ఆ కల భావము తెలిసికొనవలెనని నేను మనోవ్యాకు మొంది యున్నాననగా, కల్దీయుల సిరియాభాషతో ఇట్లనిరి రాజు చిరకాలము జీవించునుగాక . తమరి దాసులకు కల సెవియ్యుడి మేము దాని భావమును తెలియజేసెదము. రాజు – నేను దాని మరచిపోతిని గాని, కలను దాని భావమును మీరు తెలియజేయని యెడల మీరు తుత్తునియలుగా చేయబడుదురుబీ మీ యిండ్లు పెంటకుప్పగా చేయబడును. కలను దాని భావమును తెలియజేసిన యెడల దానములును బహుమానమును మహాఘనతయు నా సముఖములో నొందుదురు గనుక కలను దాని భావమును తెలియజేయుడనగా వారు – రాజు ఆ కలను తమరి దాసులమైన మాకు చెప్పినయెడల మేము దాని భావమును తెలియజేసెదమని మరల ప్రత్యుత్తరమిచ్చిరి. అందుకు రాజు ఉత్తరమిచ్చి చెప్పినది ఏమనగా – నేను మరచియుండుట మీరు చూచి కాలహరణము చేయవలెనని మీరు కనిపెట్టుచున్నట్లు నేను బాగుగా గ్రహించుచున్నాను. కాలము ఉపాయముగా గడపవలెనని అబద్ధమును మోసపుమాటలను నా యెదుట పలుక నుద్దేశించియున్నారు. మీరు కలను చెప్పలేకపోయిన యెడల నేను చెప్పిన మాట ఖండితము గనుక కలను నాకు చెప్పుడి అప్పుడు దాని భావమును తెలియజేయుటకు మీకు సామర్థ్యము కలదని నేను తెలిసికొందును. అందుకు కల్దీయులు ఈలాగు ప్రత్యుత్తరమిచ్చిరి – భూమిమీద ఏ మనుష్యుడును రాజు అడిగిన సంగతి చెప్పజాలడు, ఏ చక్రవర్తియు అధికారియు శకునగానియొద్దను గారడీవిద్యగవానియొద్దను కల్దీయునియొద్దను ఇట్టి సంగతి విచారింపలేదు. రాజు విచారించిన సంగతి బహు అసాధారణమైనది, దేవతలు కాక మరెవరును ఈ సంగతి తెలియజెప్పజాలరు దేవతల నివాసములు శరీరుల మధ్య ఉండవుగదా!"

మనమిక్కడ, ఆ కాలమందు సర్వ దేశమును పరిపాలించిన బబులోను రాజైన నెబుకద్నెజరు –

ఒక **భయంకరమైన** కల కనెననియు(**"..ఆయన మనస్సు కలతపడగా.."** ),



ఆ కల వలన కలవరపడెననియు, మధ్యరాత్రి నిద్రపెట్టక అల్లాడిన స్థితిని గూర్చి చూస్తున్నాము.

అంతేకాక, ఆ కలలోని విషయములను జ్ఞాపకమందు **ఉంచుకొనకపోయెనని** చూస్తున్నాము.

– అది జ్ఞాపకములో నుండి చెరిగిపోయినది !


కానీ అతని మనస్సు చెదరిన అనుభూతితో, త్వరగా కోపడుతూ కలవరపడుచూ ఉండెను.

ఈ విధంగా ఆ రాజు **బాధపడుతున్న** స్థితిలోనే జ్ఞానులను(ఆ రాత్రి సమయమందే) పిలిపించుటకు ఆజ్ఞ ఇచ్చెను –

**జ్యోతిష్కులు, గారడీవిద్య చేయువారు, శకునగాండ్రులును, కల్దీయులును**
(వీరు గణిత శాస్త్రవేత్తలు)

రాజు చూచిన కలను, ఆ కల యొక్క భావమును చెప్పుటకు పిలిపించబడిరి.

**కాని ఎవరూ దానిని వివరించ లేక పోయిరి.**



అటుతర్వాత జరిగినది క్రింది వాక్యమున చదువగలము

**దానియేలు 2:12**


"అందుకు రాజు కోపము తెచ్చుకొని అత్యాగ్రహము గలవాడై బబులోనులోని జ్ఞానులనందరిని సంహరింపవలెనని యాజ్ఞ ఇచ్చెను."

అందుకు రాజు కోపము తెచ్చుకొని బబులోనులోని జ్ఞానులనందరిని సంహరింపవలెనని యాజ్ఞ ఇచ్చెను.

**ఔను, రాజు యొక్క జ్ఞానుల విభాగములోని అందరు.**

ఆ కాలమందు దానియేలు అతని ముగ్గురు స్నేహితులు ఆ రాజ్యములో జ్ఞానులుగా వుండిరి - **అయితే వారు ఆ పరిస్థితులలో అక్కడ లేరు.**
అప్పుడు వారు యువకులు గాను, జ్ఞానులకు క్రింది స్థాయిలో ఉండిరి.

తర్వాత మనము క్రింది వాక్యమును చదువుదాం-



**దానియేలు 2:14-16**


**"అప్పుడు దానియేలు బబులోనులోని జ్ఞానులను చంపుటకు బయుదేరిన రాజదేహ సంరక్షకుల యధిపతియగు అర్యోకు దగ్గరకు పోయి, జ్ఞానయుక్తముగా మనవి చేసెను-రాజు నొద్దనుండి ఈ యాజ్ఞ యింత త్వరితముగా వచ్చుట ఏమని రాజు యొక్క అధిపతియైన అర్యోకు నడుగగా అర్యోకు ఆ సంగతిని దానియేలునకు తెలియజెప్పెను. అప్పుడు దానియేలు రాజుసన్నిధికి పోయి స్వప్న భావమును తెలియజెప్పుటకై తనకు సమయము దయచేయుమని రాజును బతిమాలెను."**

**అర్యోకు** అను రాజదేహ సంరక్షకుల యధిపతి ద్వారా దానియేలు అన్ని విషయములను తెలుసుకొని, అతడు రాజు యొద్ద వెళ్లి ఆ కలను వివరించుటకై **కొంత సమయమును (అవకాశమును)** అడిగి వేడుకొనెను.

అటు తర్వాత ఏమి జరిగిందో చదువుదాం

**దానియేలు 2:17-19**

**"అప్పుడు దానియేలు తన యింటికి పోయి తన స్నేహితులైన హనన్యాకును, మిషాయేలునకును, అజర్యాకును సంగతి తెలియజేసి, తానును తన స్నేహితులును బబులోనులో తక్కిన జ్ఞానులతో కూడ నశింపకుండునట్లు ఆ కల యొక్క మర్మవిషయములో పరలోకమందున్న దేవుని వలన కటాక్షము పొందు నిమిత్తమై ఆయనను వేడుకొనుడని వారిని హెచ్చరించెను. అంతట రాత్రియందు దర్శనము చేత ఆ మర్మము దానియేలునకు బయలుపరచబడెను గనుక దానియేలు పరలోకమందున్న దేవుని స్తుతించెను."**



దానియేలు , అతని ముగ్గురు హెబ్రీ స్నేహితులగు **మిషాయేలు, అజర్యా, హనన్యా** (షద్రకు, మేషాకు, అబేద్నెగో అని బబులోనులో పిలువబడిరి) ప్రార్థన సమావేశం అయిన తర్వాత ఏకీభవించి దేవునికి మొర్రపెట్టిరి. అపుడు ఆ ప్రార్థనకు ఫలితంగా దానియేలు నిద్రించుచున్నపుడు దేవుడు అతని స్వప్న దర్శనము నందు కలను గూర్చి బయలుపరచెను.

మరుసటి రోజు రాజు సన్నిధిలో దానియేలు దేవుడు తనకు బయలుపరచిన కార్యములను వివరించి చెప్పుటకు మొదలుపెట్టెను, చదువుదాం-

**దానియేలు 2:28-30**

**"అయితే మర్మములను బయలుపరచగ దేవుడొకడు పరలోకమందున్నాడు, అంత్యదినముల యందు కలుగబోవు దానిని ఆయన రాజగు నెబుకద్నెజరునకు తెలియజేసెను. తాము పడక మీద పరుండగా తమరి మనస్సులో కలిగిన స్వప్న దర్శనము ఏవనగా - రాజా, ప్రస్తుత కాలము గడచిన పిమ్మట ఏమి**

**జరుగునో అనుకొని తాము పడకమీద పరుండి మనోచింతగలవారై యుండగా మర్మములను బయలుపరచువాడు కలుగబోవుదానిని తమరికి తెలియజేసెను. ఇతర మనుష్యులకందరి కంటె నాకు విశేష జ్ఞానముండుటవలన ఈ**



**మర్మము నాకు బయుపరచబడలేదు. రాజునకు దాని భావమును తెలియజేయు నిమిత్తమును, తమరి మనస్సు యొక్క ఆలోచనలు తాము తెలిసికొను నిమిత్తమును అది బయలుపరచబడెను."**

ఈ కార్యమును వివరించుటకు ముందు, దానియేలు ఈ స్వప్నమును దాని వివరణను **బయలుపరచినందుకు** ముందు ఘనత, మహిమను దేవునికే చెల్లించి,ఈ విషయములో సొంత జ్ఞానము ఉపయోగించలేదని, తనకు ఉన్నత స్థితిలోని జ్ఞానులకంటే తక్కువవాడినని, దేవుడే బయలుపరచెనని రాజుకు స్పష్టపరిచెను.

## కీర్తింపదగిన స్థలమందుకూడా వినయ రూపము దాల్చుట - ఇది వినయమునకు ఒక గొప్ప, అద్భుతమైన ఉదాహరణ.

ఇలాగున దానియేలు మాటలాడుట మొదలుపెట్టినపుడు-

**దానియేలు 2:31-35**

**"రాజా, తాము చూచుచుండగా బ్రహ్మాండమగు ఒక ప్రతిమ కనబడెను గదా. ఈ గొప్ప ప్రతిమ మహా ప్రకాశమును, భయంకరమునైన రూపమును గలదై తమరి యెదుట నిలిచెను. ఆ ప్రతిమ యొక్క శిరస్సు మేలిమి బంగారమయమైనదియు, దాని రొమ్మును భుజములును వెండివియు, దాని ఉదరమును తొడలును ఇత్తడివియు, దాని మోకాళ్లు ఇనుపవియు, దాని పాదములో ఒక భాగము ఇనుపదియు ఒక భాగము మట్టిదియునై యుండెను. మరియు చేతిసహాయము లేక తీయబడిన ఒక రాయి, యినుమును మట్టియు కలిసిన ఆ ప్రతిమ యొక్క పాదముల మీద పడి దాని పాదములను తుత్తునియలుగా విరుగగొట్టినట్టు తమకు కనబడెను. అంతట ఇనుమును మట్టియు ఇత్తడియు వెండియు బంగారమును ఏకముగా దంచబడి కళ్లములోని చెత్తవలె కాగా వాటికి స్థలము ఎచ్చటను దొరకకుండ గాలి వాటిని కొట్టుకొనిపోయెను ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వభూతలమంత మహా పర్వతమాయెను."**

ఇక్కడ దానియేలు ఆ స్వప్నమును **వివరించి చెప్పుచున్నాడు.**

అతడు పుర్తిగా లోహముతో చేయబడిన బ్రహ్మాండమైన ప్రతిమను...అది కూడా **వేర్వేరు లోహముతో** చేయబడిన ప్రతిమను, ఆ రాజు చూచినట్లు...అది చూచుటకు **అతి గొప్ప పరిమాణంలో అద్భుతమైనదిగాను, ప్రకాశమానమైనదిగాను** ఉండెనని చెప్పుచున్నాడు.


తర్వాత ఈ ప్రతిమ నాలుగు విధములైన లోహముతో చేయబడినదిగాను... అనగా ఆ వేర్వేరు లోహములు **నాలుగు భాగములుగా** ఉండెను.



ఆ ప్రతిమ యొక్క శిరస్సు **మేలిమి బంగారముగాను,**...దాని రొమ్మును భుజములును **వెండివిగాను,**...దాని ఉదరమును, తొడలును(మోకాళ్ల వరకు) **ఇత్తడివిగాను,**...దాని మోకాళ్ల నుండి కాలిచీలమండలము వరకు **ఇనుపవిగాను,**...రెండు పాదములు మరియు కాలివ్రేలు **ఇనుము, మట్టితో** కలిసినదిగా వున్నట్లు చెప్పుచున్నాడు.

తర్వాత దానియేలు రాజుతో "మానవ చేతిసహాయముతో కత్తిరించబడని" ఒక రాయి ఆ ప్రతిమను **క్రింది భాగములో** కొట్టినది చూసెనని చెప్పెను, తర్వాత అది పొడివలె మారేవరకు క్రమపద్ధతిలో నలుగగొట్టబడెను... గాలిలో ఆ దుమ్ము చెత్తవలె దూరంగా తీసుకొనిపోయెను. ఇలాగుండగా ఆ రాయి ఒకే చోట స్థిరపడి, ఆపై పెరగడం ఆరంభిచెను..

**"...ఆ రాయి సర్వభూతలమంత మహా పర్వతమాయెను."**



**ఎలాంటి స్వప్నము ?**

**ఈ స్వప్నము యొక్క భావమేమి ?**

ఇంకా చదివినపుడు

**దానియేలు 2:36**

**"తాము కనిన కల యిదే, దాని భావము రాజుసముఖమున మేము తెలియజెప్పెదము."**

ఇక్కడ దానియేలు కల యొక్క భావమును చెప్పుటకు మొదలుపెట్టుచున్నాడు.

**ఈ ప్రతిమలో వున్న నాలుగు లోహములేమి ?**

**అవి దేనికి సూచన? ఆ రాయి దేనికి సూచన?**

**అంతేకాక, ఆ రాయి ఎందుకు ఆ ప్రతిమను నలుగగొట్టాలి ?**


దీనికి సంబంధించిన జవాబు క్రింది వాక్యము ద్వారా చదువుకొందాం.

**దానియేలు 2:37-40**

**"రాజా, పరలోకమందున్న దేవుడు రాజ్యమును అధికారమును బలమును ఘనతయు తమరికి అనుగ్రహించి యున్నాడుబీ తమరు రాజులకు రాజైయున్నారు. ఆయన మనుష్యులు నివసించు ప్రతి స్థలమందును, మనుష్యులనేమి భూజంతువులనేమి ఆకాశపక్షులనేమి అన్నిటిని ఆయన తమరి చేతి కప్పగించియున్నాడు. వారందరి మీద తమరికి ప్రభుత్వము ననుగ్రహించి యున్నాడు. తామే ఆ బంగారపు శిరస్సు. తాము చనిపోయిన తరువాత తమరి రాజ్యము కంటె తక్కువైన రాజ్యమొకటి లేచును. అటు తరువాత లోకమంత యేలునట్టి మూడవ రాజ్యమొకటి లేచును. అది యిత్తడి వంటిదగును. పిమ్మట నాలుగవ రాజ్యమొకటి లేచును. అది ఇనుము వలె బలముగా ఉండును. ఇనుము సమస్తమైన వాటిని దంచి విరుగగొట్టునది గదా. ఇనుము పగులగొట్టునట్లు అది రాజ్యములన్నిటిని పగుల గొట్టి పొడిచేయును."**

ఈ ప్రపంచమంతటిని శాసించి పరిపాలించబోయే **నాలుగు సార్వత్రిక లోక సామ్రాజ్యములను** గూర్చి దేవుడు బహు చక్కగా **చిత్రీకరించి** వివరించియున్నాడు.

ఆ రాజ్యము యొక్క గుర్తింపును, పరిపాలన కాలమును, క్రింది పట్టికలో చూడగలము




ఈ ఇనుము, మట్టితో కలపబడిన పాదములు రోమా సామ్రాజ్యము **రూపాంతరము చెందుటను** సూచించుచున్నది. అది **"ఇనుము మరియు జిగటమట్టికి"** మధ్య గల **కలయికను లేదా రాజీని లేదా సంధిని** సూచిస్తుంది. దీనిని మనము క్రింది వాక్యము ద్వారా చదివినపుడు

## దానియేలు 2:41-43

**"పాదములును, వ్రేళ్లును కొంతమట్టుకు కుమ్మరి మట్టిదిగాను, కొంతమట్టుకు ఇనుపదిగానున్నట్టు తమరికి కనబడెను గనుక ఆ రాజ్యములో భేదములుండును. అయితే ఇనుము బురదతో కలిసియున్నట్టు కనబడెను గనుక ఆ రాజ్యము**

**అలాగుననుండును ఆ రాజ్యము ఇనుము వంటి బలము గలదై యుండును. పాదముల వ్రేళ్లు కొంతమట్టునకు ఇనుపవిగాను కొంతమట్టునకు మట్టివిగాను ఉన్నట్లు ఆ రాజ్యము ఒక విషయములో బలముగాను ఒక విషయములో నీరసముగాను ఉండును. ఇనుమును బురదయు మిళితమై యుండుట తమరికి కనబడెను. అటువలె మనుష్యజాతులు మిళితములై యినుము మట్టితో అతకనట్లు వారు ఒకరితో ఒకరు పొసగకయుందురు."**

ఇక్కడ **"యినుమును మట్టియు కలిసిన ఆ ప్రతిమ యొక్క పాదము"** గూర్చి మనము వివరముగా చూద్దాం –

**ఇనుము**

రోమా సామ్రాజ్యమును దాని **పౌరసంబంధిత పరిపాలన.**

**మట్టి**

**సంఘమును,** ఈ భూమిమీద క్రీస్తు వాగ్దానము చేసిన రాజ్యమును **(మత్తయి 6:10)** స్థాపించుటకు **అధికారము పొందియున్నట్లు చెప్పుకొనే** రోమా బిషప్పును సూచించును.

ఈ రోమా సంఘముతో **సంధి కుదుర్చుకున్న**...రోమా రాజ్యములోని **విభాగములు** (నేడు ఐరోపా అని పిలువబడుచున్నది) – విశేషముగా పెపిన్(**Pepin**) మరియు చార్లిమేన్(**Charlemagne**) అనే చక్రవర్తుల పాలనలోని ఫ్రాన్సు (అప్పుడు గౌల్ అని పిలువబడెది) దేశము మరియు వీరే చరిత్రలో చెప్పబడినట్లు –

**" పరిశుద్ధ రోమా సామ్రాజ్యమును" స్థాపించిరి.**

**కాబట్టి ఇనుము, మట్టి కలిసిన పాదములు...పరిశుద్ధ రోమా సామ్రాజ్యమును సూచించుచున్నది.**

"ఇనుము, మట్టితో" మిళితమైన **10 వ్రేళ్ళకు** అర్థమేమి ?

ఇవి క్రైస్తవ రాజ్యములు లేదా "క్రిస్టెన్డం(**CHRISTENDOM**)" అను నామముతో పిలువబడే ఇవి స్వతంత్ర్యముగా క్రియచేయగల రాజ్యములు, వీరు చాలా కాలము తర్వాత ప్రపంచమంత వలసపోయి అన్యరాజ్యములను స్వాధినపరచుకొనిరి.

ఉదాహరణకు, **బ్రిటీషు సామ్రాజ్యము, ప్రాన్సు సామ్రాజ్యము, స్పానియా సామ్రాజ్యము** మొ//నవి.

**జిగటమట్టి** రాయికి **నకిలీ,** అలాగే "క్రైస్తవ రాజ్యములుగా" పిలువబడే రాజ్యములు కూడా <u>**దేవునికి లేదా క్రీస్తుకు సంబంధము లేని**</u> నకిలీ రాజ్యములకు అనుకరణ మరియు ఇది దేవుని ప్రణాళిక ప్రకారము ఏర్పరచబడిన రాజ్యము **కాదు.**

**అటు తర్వాత ఏమి జరిగెను ?**

మనము దానియేలు గ్రంథము మరల చదువుకొందాం

**దానియేలు 2:44,45**



**" ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికి చెందదు, అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగలుగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల వరకు నిలుచును. చేతి సహాయము లేక పర్వతము నుండి తియ్యబడిన ఆ రాయి యినుమును ఇత్తడిని మట్టిని వెండిని బంగారమును పగులగొట్టగా తమరు చూచితిరే, యిందువలన మహా దేవుడు ముందు జరుగబోవు సంగతి రాజునకు తెలియజేసియున్నాడు, కల నిశ్చయము, దాని భావము నమ్మదగినది అని దానియేలు రాజుతో చెప్పెను."**

**ఈ రాయి దేనిని సూచించును ?**

**నిజంగా** ఇది దీర్ఘకాలంగా ప్రార్థన చేయబడుచున్న **దైవీకమైన దేవుని రాజ్యం,** "ఈ రాజుల **కాలములోనే**" పరలోక సంబంధమైన రాజ్యం **("..చేతి సహాయము లేక పర్వతము నుండి తియ్యబడిన ఆ రాయి..")** భూమిపై స్థాపించబడుననియు చూస్తున్నాము.

ఔను, ఈ రాజ్యము మనుష్యులచే **ఏర్పరచబడక,** అది దేవునిచేతను, ఆయన **దివ్యత్వము ద్వారాను ఏర్పరచబడును.**

ఇది **మొదట** ఈ **"ప్రస్తుత దుష్ట లోకములోని"** అన్ని రాజ్యములకు ముగింపు పలికి, తర్వాత "ఆ రాయి సర్వభూతలమంత మహా పర్వతమాయెను." – అనగా భూమి అంతయు దేవుని చిత్తమును, నీతిగల దేవుని రాజ్యమును స్థాపించబడును.


ఈ విధంగా నెబుకద్నెజరు కలలో, దేవుడు దానియేలు కాలం నుండి ఇప్పటివరకు మానవ **చరిత్రలో** స్థాపించబడిన ప్రపంచపు సార్వత్రిక సామ్రాజ్యము యొక్క క్రమాన్ని బయలుపరిచెను.

ఇప్పుడు దానియేలు తానే చూచిన స్వప్నమును గూర్చి –

**దానియేలు 7:1,2**

**" బబులోను రాజగు బెల్షస్సరు యొక్క పరిపాలనలో మొదటి సంవత్సరమున దానియేలునకు దర్శనములు కలిగెను, అతడు తన పడకమీద పరుండి యొక కలకని ఆ కల సంగతిని సంక్షేపముగా వివరించి వ్రాసెను. దానియేలు వివరించి చెప్పినదేమనగా – రాత్రియందు దర్శనములు కలిగినప్పుడు నేను తేరిచూచుచుండగా ఆకాశపు నలుదిక్కుల నుండి సముద్రము మీద గాలి విసరుట నాకు కనబడెను."**

ఇక్కడ **"ఆకాశపు నలుదిక్కుల"** నుండి **"సముద్రము మీద గాలి విసరుట"** నాకు దర్శనమందు కనబడెనని చెప్పుచూ దానియేలు తన కలను మొదలుపెట్టెను–

 **దీనికి అర్థమేమి ?**

ఇక్కడ **"ఆకాశము"** అనునది **"భూమిమీద ఆత్మీయ పరిపాలనకు"** సూచనగా వున్నది.

**"నలుదిక్కుల నుండి వీచు గాలి"** అనునది భూసంబంధమైన పరిపాలనకు సూచన మరియు దాని ద్వారానే ఆత్మీయ నియంత్రణ లేదా పరిపాలన సాధకమగును.

**"నాలుగు"** అనే సంఖ్య భూసంబంధమైన పరిపాలనలోని నాలుగు విభాగములను సూచించును, అవి

**రాజకీయము/సామాజికము/ఆర్థికము/మతము**



ఇప్పుడు ఆకాశము మరియు...నాలుగుదిక్కుల గాలుల **సంయుక్త ప్రభావము "సముద్రము"** మీద పడెను... ప్రస్తుతం అది మనుష్య జాతి యొక్క పాపపు, మరణపు స్థితిని సూచించుచున్నది. ఈ విషయాన్ని మనము **యెషయా 57:20వ** వాక్యమును చదివి తెలుసుకొనగలము.

**యెషయా 57:20 – "భక్తిహీనులు కదలుచున్న సముద్రము వంటివారు, అది నిమ్మళింపనేరదు,..."**

అంతటా ఇది **రెండవ ప్రపంచం** యొక్క చిత్రము, ఎందుకంటే ఈ ప్రవచనము బయలుపడినప్పటి నుండి ఒక నిర్దిష్టమైన కాలము వరకు ఉండెను.

ఇంకా చదివామంటే–

**దానియేలు 7:3**

**"అప్పుడు నాలుగు మిక్కిలి గొప్ప జంతువులు మహా సముద్రములో నుండి పైకెక్కెను. ఆ జంతువులు ఒకదానికొకటి భిన్నములై యుండెను."**

**ఈ నాలుగు మిక్కిలి గొప్ప జంతువులు దేనికి సూచన ?**

మనము ఇదివరకే చదివి ధ్యానించిన **దానియేలు గ్రంథము 2వ అధ్యాయములో** చెప్పబడిన **నాలుగు లోక సామ్రాజ్యములు.**

ఇది క్రింది వాక్యములో ద్రృడపరచబడియున్నది, చదివెదము

**దానియేలు 7:17**

**"ఈ మహాజంతువులు నాలుగైయుండి లోకమందు ప్రభుత్వము చేయబోవు నలుగురు రాజులను సూచించుచున్నది."**

చూశారా ! ఇక్కడ చెప్పబడిన మహాజంతువులు ఆ **నాలుగు సార్వత్రిక లోక సమ్రాజ్యములను** లేదా ప్రభుత్వమును సూచించుచున్నది.

తర్వాత ఏమి జరిగినది క్రింది వాక్యము ద్వారా చదివి తెలుసుకొందాం

**దానియేలు 7:4**

**"మొదటిది సింహమును పోలినది గాని దానికి పక్షిరాజు రెక్కలు వంటి రెక్కలుండెను. నేను చూచుచుండగా దాని రెక్కలు తీయబడినవి గనుక మనుష్యునివలె అది పాదములు పెట్టుకొని నేలపైన నిలబడెను. మరియు మానవ మనస్సు వంటి మనస్సు దానికియ్యబడెను."**


## దీనికర్థమేమి ? లేదా ఇది దేనిని సూచిస్తుంది ?

ఇది మొదటి సార్వత్రిక లోక సామ్రాజ్యమునకు సూచన, అది


## బబులోను సామ్రాజ్యము

ఇప్పుడు ఇక్కడ ఉపయోగించబడిన సూచనలను గూర్చిన వివరము చూద్దాం.



 **"సింహమును పోలినది"**

బబులోను యొక్క గొప్ప శక్తి , పరాక్రమమును సూచిస్తుంది. అయితే ఈ **"సింహమునకు" "పక్షిరాజు రెక్కలుండెను".**

 **"పక్షిరాజు రెక్కలు"**

బబులోను పొందిన **ఉన్నతమైన ఎదుగుదలకు** సూచన. చదువుదాం

**(దానియేలు 4:22 - "నీ ప్రభావము వృద్ధిపొంది ఆకాశమంత ఎత్తాయెను...")**

పక్షిరాజు మాత్రమే చాలా **ఎత్తుగా** ఎగురగలదు, కాబట్టి ఎతైన స్థాయిలో నున్న బబులోను యొక్క ప్రభావమును **పక్షిరాజుతో పోల్చి** చెప్పబడినది.

ఈ బబులోను సామ్రాజ్యము యొక్క మహిమను, ఎతైన స్థాయిని **సూచించుటకు** సింహము మాత్రమే సరిపోదు కాని పక్షిరాజు రెక్కలు కూడా అవశ్యమైయుండెను.

వాస్తవానికి, సింహమునకు..."**పక్షిరాజు**" **రెక్కలు** అవశ్యమైయుండెను.

**"నేను చూచుచుండగా"**

ఇది బబులోనీయుల చరిత్రలో...గడిచిన **కొంత కాలమునకు సూచన**

**"దాని రెక్కలు తీయబడినవి"**

నెబుకద్నెజరు యొక్క రాజ్య అధికారము, మహిమ అతని నుండి తీయబడుటని సూచిస్తుంది.

**దానియేలు 4: 31లో** చదివి తెలుసుకోవచ్చు - **"నీ రాజ్యము నీ యొద్ద నుండి తొలగిపోయెను".**

**"మానవ మనస్సు వంటి మనస్సు దానికియ్యబడెను"**

నెబుకద్నెజరు **"ఏడు మార్లు"** జంతువు పోలికను పొందిన అనుభవములను, **తర్వాత** తన్ను తగ్గించుకొని **"పరలోకమందున్న దేవుని"** మహిమపరచి స్తుతించిన అతని అనుభవములను సూచిస్తుంది, దీనిని **దానియేలు 4:34-37వ** వాక్యములో చదువగలము.

రెండవ జంతువును గురించి క్రింది వాక్యములో చదువగలము-

**దానియేలు 7:5**

**"రెండవ జంతువు ఎలుగుబంటిని పోలినది, అది యొక పార్శ్వము మీద పండుకొని తన నోట పండ్ల మధ్య మూడు ప్రక్కటెముకలను పట్టుకొనినది. కొందరు లెమ్ము విస్తారముగా మాంసము భక్షించుము అని దానితో చెప్పిరి."**



**ఇది మాదీయ-పారసీక సామ్రాజ్యము** యొక్క చిత్రము.

ఇక్కడ ఉపయోగించిన సూచనలను గూర్చి వివరముగా చూద్దాం-

**"ఎలుగుబంటి పోలినది"**

ఇది మాదీయ-పారసీక రాజ్యమునకు సూచన.

**ఎందుకు అని ప్రశ్నించవచ్చును?**

మాదీయ-పారసీక సామ్రాజ్యము
సైనిక వ్యూహరచనలో

.......ముట్టడివేసి

విరోధి దేశములను చుట్టుముట్టి చెరపట్టుకొనుటలో సమర్థులు.

ఈ విధంగా వారు శత్రు దేశమునకు ఆహార సామాగ్రిని **అందకుండా ఆపివేసి**, జీవించుటకు వీలుకాకుండ **ఒత్తిడిచేసి** జయించేవారు,...అది **"ఎలుగుబంటి కౌగిలింత"** వలె బిగించిపట్టుకొని శ్వాస తీసుకోవడం ఆపివేసి, బాధితులను జీవించుటకు వీలుకాకుండ ఒత్తిడిచేయును.

**ఇలాగున మాదీయ-పారసీక రాజ్యము**
**ఎలుగుబంటితో...పోల్చబడినది.**

**"అది యొక పార్శ్వము మీద పండుకొని"**

ఇది సంఖ్యాపరంగా మాదీయుల కంటే పారసీకులు ఎక్కువగా ఉండుట ద్వారా ఆ రాజ్యముల మధ్య నున్న **అసమానత్వమును** సూచిస్తుంది. దాని రెండు చేతులు **మాదీయ-పారసీకు మధ్య వున్న ఐక్యతను** సూచిస్తుంది.

**"మూడు ప్రక్కటెముకలను పట్టుకొనినది"**

ఒక జంతువు ఇతర జంతువులను మ్రింగేలాగున ఇది లోకమందు సర్వాధికారము పొందుటకు ముందు మాదీయ-పారసీక సామ్రాజ్యము **మూడు ముఖ్యమైన రాజ్యములను** కైవశము చేసుకొనెను. అవి

1. **ఐగుప్తు రాజ్యము**
2. **లూదియా రాజ్యము**

## 3. బబులోను రాజ్యము

**"లెమ్ము విస్తారమైన మాంసము భక్షించుమని"**

మాదీయ-పారసీకులకు బబులోనును పూర్తిగా కైవశము చేసుకొని...భక్షించుటకు దొరికిన **దైవీక ఆజ్ఞలను** సూచించును. దీనిని గూర్చి చదువుదాం-

**దానియేలు 5:27,30,31 - "ఫెరేస్ అనగా నీ రాజ్యము నీ యొద్ద నుండి విభాగింపబడి మాదీయులకును పారసీకులకును ఇయ్యబడును..."**

ఇప్పుడు మూడవ జంతువును చూద్దాం

**దానియేలు 7:6**

**"అటుపిమ్మట చిరుతపులిని పోలిన మరియొక జంతువును చూచితిని. దాని వీపున పక్షిరెక్కల వంటి నాలుగు రెక్కలుండెను. దానికి నాలుగు తలలుండెను. దానికి ఆధిపత్యమియ్యబడెను."**

ఇక్కడ చూస్తున్న చిరుతపులి చిత్రము

**.....గ్రీకు రాజ్యమునకు సూచనగా వున్నది.**



మనమిప్పుడు దాని యొక్క చిహ్నములను లేదా సూచనలను అర్థం చేసుకుందాం-

### "చిరుతపులిని పోలిన"

**ఈ రాజ్యము అతివేగంగా లోకమంత స్థాపించబడినందున**...గ్రీకు రాజ్యము చిరుతపులితో పోల్చబడియున్నది.

ఇక్కడ "చిరుత" అంటే గొప్ప గ్రీకు చక్రవర్తియైన **"మహా అలెగ్జాండరు"** లోకమంతటిని **వేగంగా కైవశం** చేసుకొని **గ్రీకు సమ్రాజ్యము** స్థాపించినందుకు సూచనగా వున్నది.

భూమిమీద చిరుత వేగంగా వెళ్లే జంతువు,..అందుకే చిరుత వేగమును సూచించుచున్నది.

### "దాని వీపున పక్షిరెక్కలు వంటి నాలుగు రెక్కలుండెను"

మహా అలెగ్జాండరు ఈ పరిపాలనను చేపట్టుటకు అతనికి సహాయంగా వుండిన **నలుగురు సైన్యాధిపతులు** నాలుగు రెక్కలుగా ఉదహరింపబడుచున్నది. ఈ నలుగురు సైన్యాధిపతులు **"చిరుతపులివలె"** వేగంగా **పరిగెత్తుటయే** కాక, నేలమీద కాలు తగులకయే ఆకాశమందు ఎగురుతు లోకాన్ని కైవశం చేసుకొనుటకు సహాయపడిరి.

### "దానికి నాలుగు తలలుండెను"

ఇతడు రాజ్యము స్థాపించి తన **32వ** వయస్సున చనిపోయినందున, అతనికి **పిల్లలు కాని...వారాసులు కాని...లేనందున** ఆ రాజ్యము నాలుగు విభాగములుగా విభజింపబడి, **నలుగురు సైన్యాధిపతులు** ఒక్కొక్క విభాగమునకు **నాయకులిగా** లేదా రాజులుగా పరిపాలించుటను సూచిస్తుంది. అది,

- **సైన్యాధిపతి కసండర్(CASSANDER) - మాసిదోనియా, గ్రీకు పట్టణము**
- **సైన్యాధిపతి లైసిమకస్(LYSIMACHUS) - ఆసియా( మైనర్), తీరస్**
- **సైన్యాధిపతి సెల్యుకస్ నికాటోర్(SELEUCUS NICATOR) - మెసపొటోమియా, సిరియా**
- **సైన్యాధిపతి టాలమి(PTOLEMY) - ఈజిప్టు, పాలస్తీనా**

అటుతర్వాత నాల్గవ జంతువును గూర్చి చదువుకొందాం –

## దానియేలు 7:7

**“పిమ్మట రాత్రియందు నాకు దర్శనములు కలిగినపుడు నేను చూచుచుండగా, ఘోరమును భయంకరమునగు నాలుగవ జంతువొకటి కనబడెను. అది తనకు ముందుగా నుండిన యితర జంతువుకు భిన్నమైనది, అది మహాబల మహాత్త్యము గలదిబీ దానికి పెద్ద ఇనుప దంతములును పదికొమ్ములు నుండెను, అది సమస్తమును భక్షించుచు తుత్తునియలుగా చేయుచు మిగిలినదానిని కాళ్ల క్రింద అణగద్రొక్కుచుండెను.”**

ఈ వికారమైన జంతువు, **“ఘోరమును, భయంకరమునగు”** మరియు **“మహాబల మహాత్త్యము”** భూమిమీద ఉన్న ఏ ఇతర జంతువువలె కాదు –




మనమిప్పుడు ఈ సూచనలను గూర్చి అర్థం చేసుకుందాం–

**“మహా బలముగలది”**

ఇది రోమా ప్రభుత్వము యొక్క **సైన్యాధికారమును, బలమును** సూచిస్తుంది. వేరే ఏ రాజ్యము ఇలాంటి సైన్యము కలిగి ఉండలేదు.

**"పెద్ద ఇనుప దంతము ఉండెను"**

ఒక జంతువు తన పళ్లను (దంతములను) ఆయుధముగా ఉపయోగించురీతిగా...రోమా ప్రభుత్వము యొక్క **ముట్టడి** లేదా **"యుద్ధ నైపుణ్యతలు"** మరియు ఎప్పుడు ఏ రాజ్యములో లేని విధముగా యుద్ధములో **ఇనుమును, ఆయుధశాలను, యుద్ధ సామాగ్రిని** అధికముగా ఉపయోగించుట ద్వారా **అధిక బలమైన సైనికవ్యవస్థను లేదా దేశరక్షణను** కలిగియుండుటను సూచించుచున్నది.

**"దానికి పది కొమ్ములుండెను"**

ఇంత పెద్ద రోమా సామ్రాజ్యము **10 భాగములుగా విభజించబడి** వాటిని పది మంది రాజులు ఏలుచుండిరి.

**ఉదాహరణకు:** పాలస్తీనా ప్రాంతమును హేరోదు రాజు ఏలుచుండెను **(లూకా 23:7, అపొ. కా.25:13)**

ఇంకను దీనిని గూర్చి క్రింది వాక్యములో చదువగలము -

**దానియేలు 7:8**

**"నేను ఈ కొమ్ములను కనిపెట్టగా ఒక చిన్నకొమ్ము వాటి మధ్యను లేచెను. దానికి స్థలమిచ్చుటకై ఆ కొమ్ములలో మూడు పెరికివేయబడినవి. ఈ కొమ్మునకు మానవుల కన్నులవంటి కన్నులును గర్వముగా మాటలాడు నోరును ఉండెను."**

**ఇవి దేనికి సూచన ?** అర్థమును వివరముగా చూద్దాం.

**"నేను ఈ కొమ్ములను కనిపెట్టగా"**

ఇది రోమా సామ్రాజ్యము దాటివచ్చిన కాలవ్యవధిని చూపుతున్నది. దీనికి తర్వాత **ఏదో కొన్ని కార్యములు జరిగినవి.**

**"ఒక చిన్న కొమ్ము వాటి మధ్యను లేచెను"**

ఇది రోమా ప్రభుత్వము నుండి ఒక చిన్న రాజ్య విభాగము వేరుగా **లేచుటకు సూచన.**

**"దానికి స్థలమిచ్చుటకై ఆ కొమ్ములలో మూడు పెరికివేయబడినవి"**

ఇది రోమా ప్రభుత్వము యొక్క మూడు విభాగముల పతనమును సూచిస్తుంది -

హెరులి(HERULI), తూర్పు ఎక్స్రార్కేట్(EASTERN EXTRARCHATE), ఆస్ట్రోగోత్స్(OSTROGOTHS) మొదలగువాటి **పతనము** ద్వారా ఆ "చిన్న కొమ్ము" లేచుటకు మార్గము సిద్ధపరచినది.

**ఈ "చిన్నకొమ్ము" దేనిని లేక ఎవరిని సూచించుచున్నది?**

ఇది రోమా ప్రభుత్వము నుండి **లేచిన** రోమా బిషప్పు **శక్తిని** లేదా అధికారమును సూచిస్తున్నది. ఇతడొక **వ్యత్యాసమైన పద్ధతిలో** ప్రభుత్వమును స్థాపించుటకు ప్రయత్నించెను.

వివరణ కొరకు ఉపయోగించిన సూచనలను గమనించండి-

**"మానవుల కన్నులవంటి కన్నులును గర్వముగా మాటలాడు నోరును ఉండెను."**

ఇది రోమా సామ్రాజ్యములో అధికారము పొందటానికి రోమా బిషప్పు ఉపయోగించిన **కుయుక్తిగల, తెలివిగల** పద్ధతులను...భూమిపై దేవుని రాజ్యమును స్థాపించుటకు వారికి **అధికారమున్నది** అని వేద గ్రంథములో నుండి **గొప్ప దైవీకమైన వాదనలు** చేయుట ద్వారా వారు రోమా రాజ్యంలో అధికారము పొందుటను సూచిస్తున్నది.

**ఇలాగున పోప్ మార్గము...పుట్టినది.**

ప్రతి పోపు ఒక రాజువలె ఉండెను. ఇతర రాజుల(లేదా "కొమ్ములు") వలె కాకుండా వీరు **మతపరముగాను, రాజ్యాంగపరముగాను** అధికారము చెలాయించిరి. ఇలాగున ఆ చిన్నకొమ్ము **పోపు పరిపాలనకు** సూచనగా ఉన్నది.

ఈ విచిత్రమైన పోపు పరిపాలన **క్రీ.శ. 799 నందు పరిశుద్ధ రోమా సామ్రాజ్యము** స్థాపించుటకు ఆరంభించెను, తర్వాత ఐరోపాలో వున్న రాజులు, చక్రవర్తులందరు పోపు పరిపాలనకు లోబడి యుండిరి.

**ప్రభువు యొక్క రెండవ రాకడకు ముందు వరకు...ఈ రోమా సంఘము పరిపాలించుచుండెను.**

ఈ ప్రవచనమునకు ఏ మాయెను ? క్రమముగా చదివి తెలుసుకొందాం .

## దానియేలు 7:9

**"ఇంక సింహాసనములను వేయుట చూచితిని, మహా వృద్ధుడొకడు కూర్చుండెను..."**

**ఈ "మహా వృద్ధుడు" ఎవరు ?**

ఈయన, **తండ్రియైన దేవుడు** న్యాయతీర్పు చేయుటకు సూచనగా చూపబడెను.

**అంతేకాక, ఆయన న్యాయతీర్పును గూర్చి ఏమని చదువుకొనియున్నాము?**

పేజిలను క్రింది వాక్యమునకు త్రిప్పెదము–

## దానియేలు 7:12

**"మిగిలిన ఆ జంతువుల ప్రభుత్వము తొలగిపోయెను..."**

ఔను, ఈ **జంతువుల** యొక్క భూసంబంధమైన పరిపాలన లేదా సామ్రాజ్యము తొలగిపోయెను !

మరియు **ఆ రాజ్యములు**...తరువాతి వచనములో చెప్పబడిన ఒకనికి ఇయ్యబడెనని కనుకొనగలము –

## దానియేలు 7:13

**"..., ఆకాశ మేఘారూఢుడై మనుష్యకుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను."**

**ఈ వాక్యమున చెప్పబడినదెవరు ?**

ఇది తండ్రియొద్దకు తేబడిన మన **ప్రభువైన యేసుక్రీస్తును** సూచించును.

ఇంకా చదివితే, ఏమి చూడగలము–

## దానియేలు 7:14

**"సకల జనులును, రాష్ట్రములును ఆ యా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయనకీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనవి అదెన్నటికిని తొలగిపోదు. ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు."**



ఔను, ఆయనకు

**"మహిమయు ఆధిపత్యమును... ప్రభుత్వమును"** <u>ఇయ్యబడును</u>,

సకల జనులును ఆయనను సేవించెదరు. ఆయన రాజ్యము శాశ్వతమైనది,

ఇతర రాజ్యమువలె అదెన్నటికిని తొలగిపోదు మరియు...

**ఎప్పుడును లయము కాదు.**

**ఔను, ఈయన రాజ్యము...ఐదవ సార్వత్రిక సామ్రాజ్యముగా పిలువబడును.**

ఇంకా రాజ్యమును గూర్చి 27వ వచనములో చదివినపుడు

**దానియేలు 7:27**

**"ఆకాశమంతటి క్రిందనున్న రాజ్యమును అధికారమును రాజ్య మహాత్మ్యమును మహోన్నతుని పరిశుద్ధులకు చెందును,..."**

ఔను, ఈ వాక్యములో **దేవుని రాజ్యము** గురించి చెప్పబడియున్నది, ఈ దేవుని రాజ్యమును **పరిశుద్ధులతో(Saints)** అనగా **"యేసుప్రభువు యొక్క సంఘముతో"** పాలుపంచుకొనబడును.

దీనిద్వారా మన ప్రభువైన యేసుక్రీస్తు ఆయన సంఘమునకిచ్చిన వాగ్దానము నెరవేరుతుంది. క్రింది వాక్యములో చదువుదాం-

**లూకా 22:29**

**"నా తండ్రి నాకు రాజ్యమును నియమించినట్టుగా నా రాజ్యములో...నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను."**

ఔను, యేసు దేవుని నుండి పొందుకొనిన **రాజ్యములో ఒక భాగమును** తన శరీరమగు సంఘమునకు ఇచ్చును. యేసుప్రభువు రెండవ రాకడలో భూమిమీద దేవుని రాజ్యమును స్థాపించినపుడు ఈ కార్యము నెరవేరును **(మత్తయి 6:10).**

## సంఘము పరిపాలించుటకు ఇది సమయము కాదు !

దానికి ప్రతిగా, క్రీస్తు అడుగుజాడలను అనుసరించుట ద్వారా వచ్చే **శ్రమలు** అనుభవించి **"కుమారుని సారుప్యమును" ధరించుకొనుట యందు విశ్వాసమును** వ్యక్తపరచవలెను.

ఈ విషయమును బైబిలు నందు స్పష్టముగా వ్రాయబడియున్నది, తెలుసుకొందాం-

**2 తిమోతి 2:12**

**"సహించిన వారమైతే ఆయనతో కూడ ఏలుదుము. ఆయనను ఎరుగమంటే మనలను ఆయన యెరుగనను."**

**అపో.కా 14:22**

**"శిష్యుల మనస్సులను దృఢపరచి - విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము**

దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి."

ప్రకటన 3:21

"నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనము నందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను."

**ఈ విషయములను చాలామంది తప్పుగా అర్థముచేసుకొని, యేసుకంటే ముందుగా సంఘము పరిపాలించుటకు ఆరంభించెను.**

ఈ **లక్షణమే "జిగటమన్ను" లేదా "చిన్న కొమ్మును"** సూచిస్తుంది !


కాని, **నిజమైన** దేవుని రాజ్యము...**యేసుక్రీస్తు రెండవ రాకడలో** స్థాపించబడును. అప్పుడు ఆయన యందు విశ్వాసముతో **వెంబడించు శిష్యులు ఆయన వలె ఆయనతో కూడ** ఉండెదరని చదువుచున్నాము.

మత్తయి 25:31

"తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడైయుండెను."

ఔను, ఇదే యేసుక్రీస్తు, తన సంఘమును **మహిమలో వచ్చుట!**

ప్రియమైన మిత్రులారా, మనమిప్పుడు దానియేలు స్వప్నము నందు **నేడు మనమెక్కడ వున్నామని** చూద్దాం !



**ఔను, నేడు మన మధ్య ఏ రాజు లేడు ! రాజులందరు కనుమరుగయ్యారు ! ఎందుకు ?**

**ఎందుకంటే మనమందరు ఈ లోక రాజ్య పరిపాలన యొక్క అంతమునకు వచ్చియున్నాము...అదే సమయమున మనము నేడు ఐదవ సార్వత్రిక లోక సామ్రాజ్యము యొక్క వాకిట నిలిచియున్నాము.**

**—అది భూమిపై దేవుని రాజ్యము !**

నేడు జరుగుచున్న కార్యములను గూర్చి చదువుకొందాం....

## కీర్తన 110:5

**"తన కోపదినమున రాజులను నలుగగొట్టును."**

ఔను, అన్ని విధములైన **సర్వాధికారులును,** రాజ్యమును భూమి నుండి అదృశ్యమాయెను.

అటుపిమ్మట చదువుటను కొనసాగిద్దాం-

## కీర్తన 110:6

**"అన్యజనులకు ఆయన తీర్పు తీర్చును, దేశము శవములతో నిండియుండును."**



ఎప్పుడు లేని విధముగా, ఈ ఆఖరి 75 సం//లుగా <u>**అనేక మంది ప్రాణము కోల్పోతున్నారు,**</u>

**యుద్ధములు తర్వాత యుద్ధములు**....,మనము మొదటి ప్రపంచ యుద్ధము, రెండవ ప్రపంచ యుద్ధము, వియట్నాం యుద్ధం, ఇరాన్-ఇరాక్ యుద్ధము, ఇలాగున అనేక యుద్ధమును ఎదుర్కొనియున్నాము.




అనేక వేల, వందలమంది ప్రజలు ఈ యుద్ధములో ప్రాణము పోగొట్టుకొనియున్నారు, నిజముగా "అన్ని ప్రదేశములు"**(దేశములో )** **"శవములతో"** నింపబడినవి.

**నిజముగా, దేవుని రాజ్యము స్థాపించబడుట ఆరంభమైనది !**

**రాజుల పరిపాలనకు తర్వాత దేవుడు అనేక పరిపాలన పద్ధతులను అనుమతించెను -**
**కాని అవన్నియు స్వార్ధము వలనను, పేరాశ వలనను విఫలమగును !**

ఇదివరకు వుండిన అనేక పరిపాలన పద్ధతులను ఒక్కొక్కటిగా చూద్దాం.

# కమ్యూనిజం - Communism

**చైనా మరియు రష్యా అంతయు, ఐరోపాలో కొన్ని ప్రాంతములలో** ఈ
కమ్యూనిజం పరిపాలన పద్ధతిని అనుసరిస్తుంది.
ఇది శాంతి,సమృద్ధి తెచ్చునని అందరు ఎదురుచూచిరి.

**అప్పుడు ఏమి జరిగింది ?**

రష్యా ముక్కలు ముక్కలుగా చెదరిపోయి కమ్యూనిజం ఒక అంతమునకు వచ్చినది. అలాగే ఇతర దేశములో వాటి పరిపాలన అంతమొందెను. నేడు చైనాలో కూడా అంతరించుచున్నది.

# సోషలిజం - Socialism

ఈ పద్ధతి కూడా అల్పమైనదిగాను, ప్రయోజనము లేనిదిగానే
తన్ను రుజువుచేసుకొన్నది

# ప్రజాస్వామ్యం - Democracy

లోకమున అతి పెద్ద ప్రజాస్వామ్యమునకు ఉదాహరణగా మన భారతదేశమున్నది.
మొదట కాంగ్రెసు అనే ఒకే పార్టీ వుండెను. అది చాలా కాలము వరకు
పరిపాలించుచుండెను.

**తర్వాత ఏమి జరిగెను ?**

ఇతర పార్టీల కలయికతో భారతీయ జనత పార్టీకి**(బి.జె.పి.)**
**అవకాశమివ్వబడెను.**

అటుతర్వాత **సంయుక్త పరిపాలన పద్ధతిలో** మన భారతదేశము
పరిపాలన చేయుచున్నది.

అందరు ప్రయత్నించినా ఎలాంటి సమస్య పరిష్కారము పొందలేక **ఓటమి**
పొందుచున్నది.

ప్రవచనములో వీటిని గూర్చిన **సత్యము స్పష్టముగా** చూడొచ్చు

**ఆమోసు 5:19**

**"ఒకడు సింహము నొద్దనుండి తప్పించుకొనగా ఎలుగుబంటి యెదురైనట్టు, వాడు ఇంటిలోనికి పోయి గోడమీద చెయ్యి వేయగా పాము వాని కరచినట్టు ఆ దినముండును."**

**ఈ వాక్యము యొక్క భావమేమి ?**

మనము ఇప్పుడు ఈ ప్రవచనము యొక్క వివరణ చూద్దాం.

మనమున్న ఈ కాలములో, **రాజుల పరిపాలన అంతరించిపోయిన** తర్వాత వృద్ధిలోకి వచ్చిన **వేరు ఇతర పరిపాలన పద్ధతులను** సూచించు ప్రవచనము.

ఇచ్చుట **"ఒకడు"( మనుష్యుడు)** అనగా **లోకమంతట వున్న మానవాళి యావత్తుకు** సూచనగా వున్నది – లోకలోని సకల దేశములు.

**"సింహము"**

ఇది బ్రిటీషు పాలనకు సూచనగా వున్నది –

ఇది బ్రిటీషు పాలనకు సూచనగా వున్నది – ఈ **మహా సర్వాధికార** వ్యవస్థ మొదటి ప్రపంచ యుద్ధము తర్వాత చెదరిపోయినది.

ఇది రాజుల పరిపాలన యొక్క **పతనమును,** ముగింపును సూచిస్తుంది...**ఇది కూడ ఒక ప్రభుత్వ పద్ధతి.**

**"ఎలుగుబంటి"**

– ఇది రష్యాలో వున్న **కమ్యూనిజమునకు** సూచన.

**(ఎలుగుబంటి రష్యాలోని కమ్యూనిజమునకు సూచన).** ఈ ప్రభుత్వము పద్ధతి కూడా తృప్తిపరచక **ఓటమి** చెందెను.

**"ఇల్లు"**

ఇది **ప్రజాస్వామ్యమును** సూచిస్తుంది. ఇది ప్రజల **వలన** ప్రజల **ద్వారా** ప్రజల **కోసం** స్థాపించబడిన ప్రభుత్వము. కాబట్టి ఈ ప్రభుత్వము ఒక **"ఇంటిలో"** వున్నట్లు వున్నది.

### "గోడమీద చెయ్యి వేయగా"

కొంత కాలము ఇది **ఆదర్శ ప్రభుత్వముగా**
**కనిపించునందువలన**...ఆరంభములో భద్రతగా ఉన్నట్లు ఉండును.

### "పాము కరచినట్లు"

ప్రభుత్వములో **స్వార్థము, పేరాశ, అవినీతి** అనే సాతాను గుణాలు ఉన్నందువలన ఈ ప్రజాస్వామ్య పద్ధతి కూడా **ఓటమి** చెందును.

ఔను, మనుష్యులచే ఏర్పరచబడిన అన్ని ప్రభుత్వములు **ఓటమినే సంధించును.**

**కాబట్టి దేవుని రాజ్యమే దీనికి ధీటైన జవాబు !**

ఎందుకంటే మనము ప్రవచనములో చదివినపుడు

**హగ్గయి 2:7**

**"...అన్యజనులందరి యొక్క యిష్టవస్తువులు తేబడును..."**

ఔను, **"అన్యజనులందరి యొక్క యిష్టవస్తువులు"**...దేవుని రాజ్యమే.
లోక ప్రజలందరు ఇష్టపడే ఈ రాజ్యము **సమాధానమును, జీవమును, సంతోషమును** తెచ్చును.
వాటిని ....**యేసుప్రభువు** మరియు
**భూమిపై దేవుని రాజ్యములో మాత్రమే కనుగొనగలము !!**

**ఇప్పుడు మనము రాబోయే దేవుని మహిమకర రాజ్యమును గూర్చి, కొద్దిగా ధ్యానించెదము.**

### సాతాను, వాని అధికారము బంధింపబడి తొలగించబడును

ప్రకటన 20:2,3

"అతడు ఆదిసర్పమును, అనగా అపవాదియు సాతానును అను ఆ ఘట సర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు దానిని బంధించి అగాధములో

పడవేసి, ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఇక జనమును మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్రవేసెను. అటుపిమ్మట వాడు కొంచెము కాలము విడిచిపెట్టబడవలెను.”

## సత్యమును అర్థము చేసుకొనుటకై ప్రజల మనోనేత్రములు మరియు చెవులు తెరువబడును

### యెషయా 29:18

“ఆ దినమున చెవిటివారు గ్రంథవాక్యములు విందురు అంధకారము కలిగినను గాఢాంధకారము కలిగినను గ్రుడ్డివారు కన్నులార చూచెదరు”

## దేవుని జ్ఞానము తేటపరచబడి, లోకమంతట నిండియుండును

### జెకర్యా 14:9 / హబక్కూకు 2:14

“యెహోవా సర్వలోకమునకు రాజైయుండును, ఆ దినమున యెహోవా ఒక్కడే అనియు,

“ఏలయనగా సముద్రము జలములతో నిండియున్నట్లు భూమి యెహోవా మాహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును.”

## ఇష్టపూర్వముగా సకల జాతులు దేవుని యొద్దకు వచ్చి, ఆయన యొద్ద నేర్చుకొని, లోబడియుందురు

### కీర్తన 22 :27,28/ యెషయా 2:2

“భూదింగతముల నివాసలందరు జ్ఞాపకము చేసికొని యెహోవాతట్టు తిరిగెదరు, అన్యజనుల వంశస్థులందరు నీ సన్నిధిని నమస్కారము చేసెదరు.”

“అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు.”

**సకలవిధములైన యుద్ధములు ఆగిపోయి, భద్రతాదళము తెరమరుగైపోవును.**

మీకా 4:3

“ఆయన మధ్యవర్తియై అనేక జనములకు న్యాయము తీర్చును, దూరమున నివసించు బలముగల అన్యజనులకు తీర్పుతీర్చును. వారు తమ ఖడ్గములను, నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగకొట్టుదురు, జనముమీదికి జనము ఖడ్గము ఎత్తకయుండును. యుద్ధముచేయ నేర్చుకొనుట జనులు ఇక మానివేతురు.”

**మరణించిన ప్రజలు సమాధులలో నుండి లేచి వచ్చెదరు.**

యెషయా 35:10

“యెహోవా విమోచించినవారు పాటలు పాడుచు తిరిగి సీయోనుకు వచ్చెదరు. వారి తలలమీద నిత్యానందముండును. వారు ఆనందసంతోషములు గలవారై వచ్చెదరు. దుఖమును నిట్టూర్పును ఎగిరిపోవును.”

**వృద్ధాప్యమున నున్నవారు సహితము యౌవనమునకు తిరిగి మరలా పరిపూర్ణత పొందెదరు.**

యోబు 33:25

“అప్పుడు వాని మాంసము బాలురమాంసముకన్న ఆరోగ్యముగా నుండును, వానికి తన చిన్ననాటిస్థితి తిరిగి కలుగును.”

**ఇంటి సమస్యలు పరిష్కరించబడి ఎవరి ఇంట వారు వుందురు.**

యెషయా 65:21

“జనులు ఇండ్లు కట్టుకొని వాటిలో కాపురముందురు, ద్రాక్షతోటలు నాటించుకొని వాటి ఫలముల ననుభవింతురు.”

**వ్యాధులు లేనందున ఆసుపత్రులు, మందులు, సూదులు ఉండవు.**

### యెషయా 33:24

“నాకు దేహములో బాగులేదని అందులో నివసించువాడెవడును అనడు, దానిలో నివసించు జనుల దోషము పరిహరింపబడును.”

**ఎడారులు ఉద్యానవనమువలె మారును.**

### యెషయా 35:7

“ఎండమావులు మడుగులగును, ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టును, నక్కలు పండుకొనినవాటి ఉనికిపట్టులో జమ్మును తుంగగడ్డియు మేతయు పుట్టును.”

**అడవి జంతువులు మనుష్యులతో ప్రేమగా కలిసిమెలసి జీవించి, పిల్లలతో సంతోషముగా వుండును.**

### యెషయా 11:6,7,8

“తోడేలు గొఱ్ఱెపిల్లయొద్ద వాసము చేయును, చిరుతపులి మేకపిల్లయొద్ద పండుకొనును. దూడయు కొదమసింహమును పెంచబడిన కోడెయు కూడుకొనగా బాలుడు వాటిని తోలును. ఆవులు ఎలుగులు కూడి మేయును , వాటి పిల్లలు ఒక్కచోటనే పండుకొనును. ఎద్దు మేయునట్లు సింహము గడ్డి మేయును, పాలుకుడుచుపిల్ల నాగుపాము పుట్టయొద్ద ఆట్లాడును. మిడినాగు పుట్టమీద పాలువిడిచిన పిల్ల తన చెయ్యి చాచును.”

**మరణముండదు, దాని వేదనయు, బాధలు అంతమగును .**

### ప్రకటన 21:4

“ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.”

**లోకమందు సమాధానము నెలకొని, అందరు సంతోషముగా పాడెదరు.**


**యెషయా 14:7**


**"భూలోకమంతయు నిమ్మళించి విశ్రమించుచున్నది.**
**జనములు పాడసాగుదురు."**

ఔను, నిజమే..రాబోయే దేవుని రాజ్యము స్థాపించుబడుటకు
మరింత శ్రద్ధగా ప్రార్థించవలెను !

**నీ రాజ్యము వచ్చు గాక ! నీ చిత్తము భూమిమీద నెరవేర్చబడును గాక !**

**——ఆమేన్—**






For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845. E-mail: selva_1874@yahoo.co.in